# బలగం TV BALAGAM

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ గురువారం 13 నవంబర్ 2025 | www.balagamtv.com | పేజీలు 4

## ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

'యూఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరం' సమావేశానికి హాజరుకావటానికి సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఆయనతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా గురువారం ఉదయం హస్తినకు బయల్దేరి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత నిర్మాణంతోపాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, ఆ ఎలక్షన్ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కలిసి కట్టుగా పని చేసిన తీరు తదితరాంశాలను వారు హైకమాండ్ దృష్టికి తీసుకుపోనున్నారని సమాచారం. వీలైతే పలువురు కేంద్ర మంత్రులను కూడా సీఎం కలవనున్నారు. అయితే ఇప్పటి వరకూ అపాయింట్మెంట్ల సమాచారమేమీ లేదని సీఎంవో వర్గాలు పేర్కొన్నాయి. గురువారం రాత్రికి రేవంత్, మహేశ్ ఇద్దరూ తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. శుక్రవారం ఉప ఎన్నిక ఫలితాల అనంతరం మరోసారి వారిద్దరూ ఢిల్లీ అవకాశాలున్నాయని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. డిసెంబర్ 8, 9వ తేదీల్లో రైజింగ్ ఇండియాలో భాగంగా హైదరాబాద్‌లో ఇండో, యూఎస్ సమ్మిట్‌ను నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే ఈ ఇండో-యూఎస్ సమ్మిట్ కోసం పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్న సీఎం రేవంత్.. వారిని తెలంగాణకు రావాలని ఆహ్వానించనున్నారు.

## సివిల్స్ మెయిన్స్‌లో తెలంగాణ సత్తా

- ఇంటర్వ్యూకు రాష్ట్రం నుంచి 43 మంది ఎంపిక
- మొత్తం 2,736 మంది ఎంపిక




**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (మెయిన్స్) పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 2,736 మంది అభ్యర్థులు పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హులుగా ఎంపికయ్యారని యూపీఎస్సీ ప్రకటించింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 150 మంది అభ్యర్థులు ఉన్నారు. వారిలో తెలంగాణకు చెందిన వారు 43 మంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు 107 మంది ఉన్నట్లు సమాచారం.

**ఆగస్టులో మెయిన్స్ పరీక్షలు**

సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను యూపీఎస్సీ ఆగస్టు 22 నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించింది. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్‌లో ఎంపికైన అభ్యర్థులకు తదుపరి దశ పర్సనాలిటీ టెస్ట్ తేదీలను త్వరలోనే యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. తదుపరి దశలో IAS, IPS, IFS కలల వైపు అడుగు ఇంటర్వ్యూలు పూర్తయ్యాకే అభ్యర్థులు తుది మెరిట్ జాబితాలో స్థానం పొందుతారు. తుది ఎంపికైన వారు IAS, IPS, IFS తదితర సర్వీసుల్లో నియమించబడతారు. తెలంగా ణ నుంచి ఇంటర్వ్యూకి సెలక్ట్ అయిన వారంతా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సాయం పొందినవారే కావడం గమనార్హం.

**మెయిన్స్ విజేతలకు సీఎం అభినందనలు**

రాష్ట్రం నుంచి సివిల్స్ ఇంటర్వ్యూకు 43 మంది ఎంపిక కావడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. తుది దశ ఇంటర్వ్యూలో సత్తా చాటి తెలంగాణ ఖ్యాతిని దేశ వ్యాప్తం చేయాలని ఆకాంక్షించారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సింగరేణి సహకారంతో సివిల్స్ ప్రిలిమ్స్, మేయిన్స్, ఇంటర్వ్యూ వరకు మూడు దశల్లో రూ.లక్ష చొప్పున అందిస్తున్నామని చెప్పారు. అర్హత సాధించిన 43 మందికి మరో రూ.లక్ష త్వరలో అందిస్తామని ప్రకటించారు. గతేడాది ఈ పథకాన్ని ప్రారంభించగా ఇప్పటివరకు 342 మంది తెలంగాణ యువతకు 3.62 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సింగరేణి సంస్థ ద్వారా పొందారని వారు తెలిపారు. తెలంగాణ నుంచి సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన 43 మంది అభ్యర్థులకు సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు తెలిపారు.

## మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణకు చర్యలు

- సీడబ్ల్యూసీ సూచనల మేరకు కొత్త డిజైన్లు
- 20 రోజుల్లో పనులు ప్రారంభం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం అయిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు బ్యారేజీల ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడు తూ కేంద్ర జలవనరుల సంఘంతో సమన్వయం చేసుకుని శాస్త్రీయ పద్ధతు ల్లో పనులు చేపట్టేందుకు సన్నాహాలు జరుపుతున్నామన్నారు. మేడిగడ్డ కుంగి పోవడానికి, సుందిళ్ల అన్నారం బ్యారేజీల లీకేజీలకు గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, సాంకేతిక లోపాలే కారణమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్, న్యాయ కమిషన్లు పేర్కొన్నాయని తెలిపారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్‌పై కూడా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అర్హత కలిగిన స్వతంత్ర సాంకేతిక సంస్థలను నియమించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర జలవనరుల సంఘం సూచనలను పరిగణనలోకి తీసుకుని కొత్త డిజైన్లను రూపొందించాలని నిపుణులను అదేశించామన్నారు. ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఐఐటీ అనుబంధ కంపెనీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. పూణేలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ద్వారా జియో ఫిజికల్, హైడ్రాలిక్ టెస్ట్‌లు నిర్వహించి పనుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాజాగా కురిసిన భారీ వర్షాలతో బ్యారేజీల్లో నీరు చేరిందని, 15 నుంచి 20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఐదు సంస్థలను ఎంపిక చేసి అందులో నుంచి మూడింటిని ఫైనల్ చేస్తామని ఆయన తెలిపారు. డ్యామ్ సేఫ్టీ రంగంలో అనుభవం కలిగి ఉండడంతో పాటు సాంకేతిక సంస్థలతో అనుభందం ఉన్న సంస్థలను ఎంపిక చేస్తామని తెలిపారు. పునరుద్ధరణ వ్యయం మొత్తం ముందు గా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఆయా సంస్థలే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డిజైన్ల లోపాలు, పనుల నిర్లక్ష్యం, ఆర్థిక అవకతవకలపై సంబం ధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విభాగం నివేదిక ఇచ్చిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క, సీతమ్మ సాగర్, చనకా-కొరాట, దేవాదుల, చిన్న కాళేశ్వరం, సీతారామ సాగర్, ఎస్ఎల్బీసీ హెలిబోర్న్ సర్వే, డిండితో పాటు జూరాల వద్ద నిర్మించ తల పెట్టిన ప్రత్యామ్నాయ బ్రిడ్జి, సింగూర్ కాలువ లైనింగ్ పనులను ఆయన ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. పనుల పురోగతి, క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సలహాదారు ఆడిత్యా నాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజనం బకాయిలు
## రూ.163 కోట్లు విడుదల చేయండి



- ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్రంలో ఎస్సీ, మైనార్టీ గురుకులాల డైట్, అద్దె బకాయిలు, మధ్యాహ్న భోజనం బకాయిలు రూ.163 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆర్థిక శాఖ అధికారులు, గురుకులాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ గురుకులాలు, హాస్టళ్లు, ఇతర సంస్థలకు సంబంధించిన డైట్, అద్దె, కాస్మోటిక్స్ బకాయిలకు సంబంధించి రూ.51.36 కోట్లు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. వాటితోపాటు రాష్ట్రంలోని అన్ని మైనార్టీ గురుకులాలు, మైనార్టీ విద్యాసంస్థలకు సంబంధించిన డైట్, అద్దె బకాయిలు రూ.47.61 కోట్లు విడుదల చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.63.92 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించినట్లు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో, వైవిధ్యంతో కూడిన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గురుకులాలు, వసతి గృహ విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు రూ.200 పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పూర్తిస్థాయిలో పాటించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించేందుకు అధికారులు నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం సందర్శించాలని సూచించారు. అధికారుల సందర్శనకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు నిర్వాహకులు నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో సరిపడా ప్రతిభావంతులు లేరు



**బలగం టీవీ, వాషింగ్టన్**

హెచ్-1బీ వీసా విధానాలను కఠినతరం చేస్తూ విమర్శలు ఎదుర్కొంటున్న అమెరికా అధ్యక్షుడు లిలిడొనాల్డ్ ట్రంప్‌లిలి తాజాగా తన వైఖరిలో మార్పు చూపించారు. అమెరికాలో అవసరమైన స్థాయిలో ప్రతిభావంతులు లేరని, అందుకే విదేశీ నిపుణులను నియమించుకోవడం తప్పనిసరి అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ట్రంప్ "అమెరికన్ కార్మికులు విదేశీ నిపుణుల దగ్గర నుంచి నైపుణ్యాలను నేర్చుకోవాలి. శిక్షణ లేకుండా కీలక రంగాల్లో స్థానికులను నియమించడం సాధ్యం కాదు. రక్షణ, తయారీ రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం అవసరం. దక్షిణ కొరియా కార్మికులు బ్యాటరీ తయారీలో అద్భుత ప్రతిభ చూపిస్తున్నారు. అలాంటి పరిశ్రమల్లో శిక్షణ లేని వారిని నియమిస్తే ఉత్పత్తి దెబ్బతింటుంది," అని వ్యాఖ్యానించారు.

1990లో ప్రారంభమైన H-1B వీసా ప్రోగ్రామ్ కింద అమెరికాలో నైపుణ్యంతో కూడిన విదేశీ ప్రొఫెషనల్స్ నియామకానికి అవకాశం ఉంటుంది. అయితే ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విధానాన్ని కఠినతరం చేశారు. మునుపటి వరకు రూ.1 లక్ష నుంచి రూ.6 లక్షల మధ్య ఉండే వీసా ఫీజును ఇప్పుడు రూ.88 లక్షలకు పెంచినట్లులిలి వైట్‌హౌస్ ప్రకటించింది. కానీ ఈ కొత్త ఫీజు లిలికొత్త దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసా హోల్డర్లకు లేదా రిన్యువల్స్‌కి వర్తించదని స్పష్టం చేసింది.

**భారత నిపుణులపై ప్రభావం**

హెచ్-1బీ వీసాల ద్వారా భారత్ నుంచి వేలాది మంది ఐటీ నిపుణులు అమెరికాలో పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం లిలి6.5 లక్షల వీసాలులిలి జారీ అవుతుండగా, అదనంగా అమెరికాలో డిగ్రీ పూర్తి చేసిన వారికి 20,000 వీసాలు కేటాయిస్తారు. ట్రంప్ తీసుకున్న ఈ తాజా నిర్ణయాలపై అమెరికా అంతర్గతంగా విమర్శలు, కాంగ్రెస్ సభ్యుల అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆయన వీసా విధానంపై స్వరం మార్చినట్లు తెలుస్తోంది.

## విద్యాశాఖ కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ కు అదనపు బాధ్యతలు

**బలగం టీవీ, హైదరాబాద్**

విద్యాశాఖ కార్యదర్శిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సెలవులో వెళ్లడంతో ఆమె స్థానంలో కళాశాల, సాంకేతిక కమిషనర్ ఎ.శ్రీదేవసేనకు విద్యాశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. తాజాగా శ్రీదేవసేన వ్యక్తిగత పనులపై విదేశాలకు సెలవుల్లో వెళ్తుండటంతో ఆ స్థానంలో శ్రీధర్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. శ్రీదేవసేన సెలవుల కాలంలో కళాశాల, సాంకేతిక కమిషనర్‌గా, స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌గా ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య అదనపు బాధ్యతలను నిర్వహించనున్నారు.

## దక్షిణ మధ్య రైల్వేతో ఐఐటీ ఒప్పందం

**బలగం టీవీ, హైదరాబాద్**

దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్), ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్)కు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్ పీవీ మురళీ కృష్ణ, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి సమక్షంలో తేజ్ ప్రకాష్ అగర్వాల్, విజయ్ సెర్వాల్, ప్రొఫెసర్ జి నరహరి శాస్త్రి సంతకాలు చేశారు. దక్షిణ మధ్య రైల్వే సాంకేతిక పురోగతి కవాచ్ పర్యావరణ వ్యవస్థలో నిర్వహణ, అప్‌గ్రేడబిలిటీ, బహుళ విక్రేతల ఆవశ్యకతను గుణనీయంగా పెంచుతుంది. భారతీయ రైల్వే నెట్‌వర్క్ అంతటా స్కేలబుల్ మరియు సమర్థవంతమైన అమలుకు మార్గం సుగమం చేస్తుందని ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు దక్షిణ మధ్య రైల్వే, సీవోఈ, ఇరిసెట్, ఐఐటీ హైదరాబాద్‌తో భాగస్వామ్యం ఏర్పరచుకున్నాయి. ఎంబెడెట్ సిస్టమ్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్, సిస్టమ్ లెవల్ హార్డ్‌వేర్ ఇంటిగ్రేషన్‌లో ఇన్‌స్టిట్యూట్ నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటాయని ఆయన తెలిపారు.

## త్వరలో వెండి పైనా రుణాలు..

**బలగం టీవీ, హైదరాబాద్**




ఇప్పటి వరకు బంగారంపై రుణాలను అందిస్తున్న బ్యాంక్‌లు, ఇతర విత్త సంస్థలు త్వరలోనే వెండి తనఖా రుణాలను ఇవ్వనున్నాయి. ఇందుకోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక మార్గదర్శకాలను ప్రకటించింది. వచ్చే 2026 ఏప్రిల్ 1 నుంచి వాణిజ్య బ్యాంక్‌లు, బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ)లు వెండి ఆభరణాలు, నాణేలపై రుణాలు ఇవ్వడానికి అనుమతిని మంజూరు చేసింది. ఈ కొత్త నిబంధనలు గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక మద్దతును పెంచుతాయని ఆర్బీఐ భావిస్తోంది. ఒక వ్యక్తి గరిష్టంగా 10 కిలోల వెండి ఆభరణాలు లేదా 500 గ్రాముల వెండి నాణేలను తాకట్టు పెట్టి రుణం పొందడానికి వీలుంటుంది. వెండి విలువలో గరిష్టంగా 85 శాతం వరకు రుణంగా ఇవ్వవచ్చు. అయితే స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌ను నిరోధించడానికి ప్రాథమిక వెండి బిస్కెట్లు, కడ్డీలపై మాత్రం రుణాలు అనుమతించడం లేదు. గతంలో కేవలం బంగారు రుణాలకు మాత్రమే పరిమితమైన బ్యాంకులు త్వరలో వెండిని కూడా తాకట్టుగా స్వీకరించడం ద్వారా తమ పోర్ట్‌ఫోలియోను విస్తరించుకోవడానికి, కొత్త ఖాతాదారులను పెంచుకోవడంతో పాటు వాటి వ్యాపారం పెరగనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## మేడారం పనుల నాణ్యతలో రాజీవద్దు

- డిసెంబర్ 20లోగా పూర్తిచేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మేడారం పనులపై రాజకీయాలొద్దు
- మంత్రి సీతక్క



**బలగం టీవీ, మేడారం**

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఏలాంటి రాజీపడొద్దనీ, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి, డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బుధవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంకు చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొండ సురేఖ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కలిసి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రులు, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం హరిత కాకతీయ హోటల్‌లో అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాకారం లోపల, సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం, ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారానికి చుట్టూ సీసీ రోడ్డు పనులు సమాంతరంగా చేపట్టి గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు, డివైడర్లు, ప్లాంటేషన్ నెల రోజుల్లో పూర్తి కావాలన్నారు. మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పనులు డిసెంబర్ 15లోగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో క్యూ లైన్ షెడ్స్, నాలుగు రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీని 3 వేల నుంచి 10 వేలకు పెంచనున్నారు. 19ఎకరాల భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జంపన్నవాగుపై చెక్ డ్యామ్‌ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. శాశ్వత బస్‌స్టేషన్, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వివరించారు.

అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడు జరగని విధంగా మేడారం జాతరలో ముందస్తుగానే ప్రభుత్వం అభివద్ధి పనులు చేపట్టిందని, వాస్తవాలు తెలుసుకోకుండా అభివద్ధి పనులపై రాజకీయాలు చేయొద్దని తెలిపారు. కొన్ని పత్రికలు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అవాస్తవాలు రాయడం సరికాదని అన్నారు. గిరిజనుల సంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మరో వారం రోజుల్లో గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని అన్నారు. పనుల్లో ఎలాంటి నిధుల దుర్వినియోగం కాకుండా పనులు చేపట్టినా కొందరు రాజకీయం చేయడం సరికాదన్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తుందని, చరిత్రలో నిలిచిపోయే విధంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని కోరారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

## నేనెప్పుడు పదవులు కావాలని అడగలేదు

- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, ఆ సందర్భంగా ఎవరెవరికి బెర్తులు కేటాయించాలనే విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌తోపాటు తమ పార్టీ అధిష్టానానిదే తుది నిర్ణయమని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ పదవిలో తాను ఇప్పుడు పూర్తి సంతృప్తిగా ఉన్నానని ఆయన తెలిపారు. తానెప్పుడు పదవు లు కావాలని అడగలేదని పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనేది తన అభిమతమనీ, అయితే ఆ వ్యక్తి మహేశ్ కుమార్ గౌడే కావాలనే రూలేం లేదని వ్యాఖ్యానించారు.

బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మహేశ్ కుమార్ గౌడ్... పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, క్యాబినెట్ విస్తరణ, ఓట్ చోరీ, బీహార్ ఎన్నికలు, కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పని విధానం తదితరాంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తా వించారు. తమ పార్టీ అంచనాల ప్రకారం జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ కుమార్‌ను అక్కడ అభ్యర్థిగా నిలపటం తమ పార్టీకి సానుకూలంగా మారిందన్నారు. గతానికి భిన్నంగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల ఒదరూ ఈ ఉప ఎన్నిక కోసం కలిసికట్టుగా పని చేశారని తెలిపారు. ఇది తమ పార్టీలోని ఐక్యతను నిదర్శమని చెప్పారు. పోలింగ్ శాతం ఇంకా పెరిగి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. యువత పోలింగ్‌కు దూరంగా ఉన్నారని వాపోయారు. ఈ పరిస్థితి మారాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోతామనే భయంతోనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అబద్ధపు వార్తలు, అబద్ధపు ప్రచారానికి (ఫేక్ న్యూస్) పాల్పడిం దని విమర్శించారు. డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తమ పార్టీపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి చర్యల వల్ల తాత్కాలిక ఆనందమే తప్ప శాశ్వత ఫలితాలు ఉండబోవని బీఆర్ఎస్‌కు హితవు పలికారు. తమకున్న సమాచారం మేరకు బీహార్‌లో కూడా మహాఘట్ బంధన్ గెలవబోతోందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం తమ ప్రభుత్వానికి ఇంకా మూడేండ్ల సమయముందనీ, ఆ తర్వాత కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరబోతోందని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. తాను, సీఎం రేవంత్ కలిసి రెండోసారి కూడా పార్టీని గెలిపించి, సోనియా గాంధీకి బహుమతిగా ఇస్తామని వ్యాఖ్యానించారు. దేశంలో ఓట్ చోరీకి సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. అదే తరహాలో రాష్ట్రంలో కూడా ఓట్ చోరీపై విస్తృత ప్రచారం నిర్వహించి, ముగ్గురు ఎమ్మెల్యేలతో ఒక కమిటీని వేయబోతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కాబోతున్న తరుణంలో పార్టీ తరపున కూడా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తామని వివరించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా అధిష్టానం సూచనల మేరకు త్వరలోనే డీసీసీలను ఏర్పాటు చేస్తామని మహేశ్ తెలిపారు. స్థానికంగా ప్రజల్లో పట్టుండే నాయకులకే తొలి ప్రాధాన్యతనిస్తామని చెప్పారు.

## ఢిల్లీ పేలుడు ఉగ్రదాడే

- కేంద్ర క్యాబినెట్

**బలగం టీవీ, హైదరాబాద్**

ఎర్రకోట వద్ద సోమవారం జరిగిన భారీ పేలుడు ఘటనను 'ఉగ్రదాడే' అని కేంద్ర క్యాబినెట్ ప్రకటించింది. ఈ ఘటనలో జరిగిన ప్రాణనష్టంపై విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటనకు పాల్పడిన నేరస్థులు, సహకరించినవారిని, ప్రోత్సాహించిన వారిని కఠినంగా శిక్షించడానికి దర్యాప్తును వేగంగా నిర్వహించాలని ఆదేశించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై క్యాబినెట్ పరిశీలించింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర క్యాబినెట్ మౌనం పాటించింది. సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర క్యాబినెట్ ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. క్యాబినెట్ సమావేశం అనంతరం ఈ వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. దీని ద్వారా ఆరేండ్లపాటు రూ.25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.

## గెలుస్తాం.. 18న ప్రమాణస్వీకారం : తేజస్వీయాదవ్

**బలగం టీవీ, పాట్నా**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కౌన్‌బనేగా సీఎం అనే చర్చ నడుస్తుండడం, ఎన్డీఏ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఫలితాలపై మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీయాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6-7 అయినా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబడ్డారు. ఓటింగ్ ఇంకా జరుగుతుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేం తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి" అని తేజస్వీయాదవ్ అన్నారు."ఎన్నికలు ముగిసిన వెంటనే మహాగట్‌బంధన్ ప్రజాభిప్రాయాలను సేకరించింది. ఈ ఎన్నికలు 1995 ఫలితాల కంటే మెరుగ్గాన్గే ఉండొచ్చు. బీహార్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఎన్డీఏకి వ్యతిరేకంగానే ప్రజలు ఓటు వేశారు. మహాగట్‌బంధన్ గెలుస్తుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి. నవంబర్ 18న సీఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని నేను గతంలోనే చెప్పాను".. అని తేజస్వీ పునరుద్ఘాటించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణపై కఠిన చర్యలు

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**బలగం టీవీ, హైదరాబాద్**

రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టనుందని మంత్రి పొన్నం ప్రభాకం తెలిపారు. సచివాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వాహన నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎటువంటి రాజీ లేకుండా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని మరింత పటిష్ఠంలిలి చేస్తూ, రోజువారీ ఆకస్మిక తనిఖీలను చేపట్టే విధంగా కొత్త ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను రూపొందించాం. ఓవర్‌లోడ్, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై అదనపు పెనాల్టీతోపాటు వాటిని సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటాం. గత నెలలో రద్దయిన చెక్‌పోస్టుల సిబ్బందిని ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోకి తీసుకుంటున్నాం" అని మంత్రి వివరించారు.



## నాగార్జునకు క్షమాపణలు చెప్పిన కొండా సురేఖ..!

- **అర్ధరాత్రి వేళ సోషల్ మీడియాలో సంచలన వ్యాఖ్యలు..**

**బలగం టీవీ, హైదరాబాద్**

సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ మరోసారి స్పందించారు. ఈ మేరకు, అర్ధరాత్రి వేళ ఆమె తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేస్తూ, నాగార్జునకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసిన మంత్రి కొండా సురేఖ, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. "నాగార్జున ని, ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టే లేదా కించపరిచే ఉద్దేశం నాకు లేదు. నా వ్యాఖ్యల వల్ల ఆయన కుటుంబం బాధపడి ఉంటే నేను చింతిస్తున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను" అని ఆమె ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే నాగార్జున పరువు నష్టం దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన విచారణ నాంపల్లి ప్రత్యేక కోర్టులో నేడు (నవంబర్ 13, 2025) జరగనుంది. ఈ కీలక విచారణకు ఒక్క రోజు ముందు మంత్రి కొండా సురేఖ క్షమాపణలు చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

## వీధి కుక్కల బీభత్సం.. మూడేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు

- **నాగులపల్లి గ్రామంలో ఘటన, అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**

**బలగం టీవీ, హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ క్రమంలో రుత్విక్ అనే మూడేళ్ల బాలుడిపై కుక్కల గుంపు దాడి చేసింది. బాలుడు కేకలు వేయడంతో స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని కుక్కలను తరిమికొట్టారు. ఈ దాడిలో బాలుడి కంటికి గాయమవడంతో షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో సరోజినీ కంటి ఆస్పత్రికి రిఫర్ చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ, "ఇటీవలి కాలంలో గ్రామంలో వీధి కుక్కల సంఖ్య పెరిగింది. పిల్లలు, పెద్దలు భయాందోళనలో ఉన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలను వీధి కుక్కల బారి నుంచి కాపాడాలి" అని కోరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ. 3 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం

- **అబుదాబి నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద ఐఫోన్లు, ఐవాచ్‌లు, డ్రోన్లు పట్టివేత**

**బలగం టీవీ, హైదరాబాద్**

శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం రాత్రి సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ అధికారులు సడెన్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అబుదాబి నుంచి ఇతిహద్ ఎయిర్‌వేస్ ఫ్లైట్ (EY-328) లో వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద రూ. 3 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీ సమయంలో అధికారులు 65 ఐఫోన్లు, 50 ఐవాచ్‌లు, 4 వీడియో గేమ్ కన్సోల్స్, 8 హైఎండ్ డ్రోన్లు పట్టుకున్నారు. ఇవన్నీ అక్రమంగా దేశంలోకి తరలిస్తున్నట్లు నిర్ధారించడంతో వాటిని సీజ్ చేశారు. పట్టుబడిన వ్యక్తులు చెన్నైకు చెందిన మహ్మద్ జహంగీర్, నెల్లూరు జిల్లాకు చెందిన సీ. జయరాం రాజులుగా గుర్తించారు. అధికారులు వారిని విచారిస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, ఈ పరికరాలు దేశీయ మార్కెట్లో అమ్మకానికి ఉద్దేశించి అక్రమంగా దిగుమతి చేస్తున్నారని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కస్టమ్స్ విభాగం మరింత దర్యాప్తు ప్రారంభించింది.



## కాళేశ్వరం కమిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు బిగ్ రిలీఫ్ లభించింది. కాళేశ్వరం నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకొవద్దని కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాల పాటు టైమ్ ఇచ్చింది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై తీసుకున్న చర్యలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.వారంరోజుల వ్యవధిలో లిలి2,576 వాహనాలపై కేసులు నమోదులిలి చేసినట్లు అధికారులు తెలిపారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు లిలిమహిళా ఆటోలకు ప్రత్యేక అనుమతులులిలి ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

వచ్చే లిలి'రోడ్ సేఫ్టీ మంత్'లిలి సందర్భంగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాసరచన, ఇన్నోవేటివ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



## కృష్ణా నీళ్లు తేవడంలో అలసత్వం : ఎమ్మెల్సీ కవిత

**బలగం టీవీ, హైదరాబాద్**




కృష్ణానది నుంచి తాగు, సాగునీటి అవసరాలకు సరిపడ నీళ్లు తేవడంలో అలసత్వం ప్రదర్శిస్తే సీఎం ఇంటి ముందు నిర్వాసితులతో కలిసి ధర్నా చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నల్లగొండ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. గత పదేండ్లలో చాలా విజయాలు సాధించాం.. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉందని అన్నారు. మన నీళ్లు మనకు వస్తాయని అందరం అనుకున్నాం.. కానీ నల్లగొండ జిల్లాకు కృష్ణా నీళ్లు పూర్తి స్థాయిలో వచ్చాయో లేదో ఆలోచించారన్నారు. మాధవరెడ్డి ప్రాజెక్ట్, మూసీ, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులతో జిల్లాకు నీళ్లు రావాలన్నారు. కాళేశ్వరం, దేవాదుల ద్వారా కొంత నీళ్లు రావాలని, అయినా కృష్ణా నీటిపైనే ఎక్కువగా జిల్లావాసులు ఆధారపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నల్లగొండ జిల్లాకు సాగు నీరందించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇలాంటి సమస్యలపై ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనంబాట చేపట్టిందన్నారు.

కిష్టరాయినిపల్లె, నెల్లికల్ ప్రాంతాల్లో భూసేకరణ చేసి 17 ఏండ్లవుతున్నా నిర్వాసితులకు భూమి లేదు, ఉద్యోగం లేని పరిస్థితి ఉందన్నారు. సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌ను తిట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎపిడ్యూరల్ మెడిసిన్‌ను ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులో ఉంచాలని కోరారు. "మంత్రి వెంకట్‌రెడ్డికి నాతో ఏం పంచాయితీ ఉంది? మా పిల్లల్ని(జాగృతి కార్యకర్తలు) ఎందుకు అరెస్టు చేయించావు? జాగృతితో పెట్టుకున్నోళ్లు ఎవరూ బాగుపడరు.. ఇప్పుడు నేను రాజకీయాలు చేయడానికి రాలేదు. రాజకీయాలు చేసినప్పుడు మీకు గట్టి పోటీదారులను పెడతాం" అని అన్నారు. జిల్లాలో 13 లక్షల 44 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేశారని, మిర్యాలగూడ రైస్‌మిల్లుల హబ్ కావడంతో సగం ధాన్యం వాళ్లే కొనే పరిస్థితి ఉందని అన్నారు. మిగిలినవి 6 లక్షల మెట్రిక్ టన్నులేనని, వాటిని ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇస్మాయిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ డిగ్రీ కేసు.. ఢిల్లీ యూనివర్సిటీకి 3 వారాల గడువు

**బలగం టీవీ, న్యూఢిల్లీ**




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్యాచిలర్స్ డిగ్రీ వివరాల అంశంపై కొనసాగుతున్న కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించే అంశంలో దాఖలైన పిటిషన్లకు స్పందించేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయంలిలి ఇచ్చింది. ఈ కేసును చీఫ్ జస్టిస్ దేవేందర్‌కుమార్ ఉపాధ్యాయలు, జస్టిస్ తుషార్‌రావు గేదెలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఆగస్టులో సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన అప్పీలు ఆలస్యంగా విచారణకు రాకపోవడంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. కేసులో ఢిల్లీ యూనివర్సిటీ తరఫున భారత సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ కేసు తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీక కోర్టు వాయిదా వేసింది.


గమనించదగిన విషయం ఏమిటంటే, ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను బహిర్గతం చేయాలని సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఆదేశాలను ఆగస్టు 25న సింగిల్ జడ్జి పక్కన పెట్టారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ మొత్తం నాలుగు అప్పీలు కోర్టులో దాఖలయ్యాయి. వీటిని ఆర్టీఐ కార్యకర్త లిలినీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, అడ్వకేట్ మొహమ్మద్ ఇర్షద్‌లిలి దాఖలు చేశారు. సింగిల్ జడ్జి ఆగస్టు 25న ఇచ్చిన తీర్పులో, "ప్రధాని మోదీ ప్రజాజీవితంలో ఉన్నా, ఆయన వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ప్రజా ఆసక్తి కంటే పారదర్శకత ముఖ్యమని, కానీ ఆ సమాచారంతో సెన్సేషన్ సృష్టించడం సమంజసం కాదు"లి అని పేర్కొన్నారు. ఆర్టీఐ కార్యకర్త నీరజ్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు, 1978లో బీఏ పరీక్ష పాసైన వారి రికార్డులను పరిశీలించాలని 2016 డిసెంబర్ 21న సీఐసీ ఆదేశాలు జారీ చేసింది.లిలి అదే సంవత్సరంలో ప్రధాని మోదీ తన డిగ్రీ పుచ్చుకున్నట్లు సమాచారం.

## 'బాటిల్స్ ఫర్ ఛేంజ్' ద్వారా ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కు ప్రాధాన్యం

**బలగం టీవీ, సిద్దిపేట**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ (ఎస్కేఎల్‌టీజీహెచ్‌యూ) సిద్దిపేట జిల్లా ములుగులోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో మంగళవారం ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో లిలి'బాటిల్స్ ఫర్ ఛేంజ్'లిలి అనే సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని అమలు చేయడానికి ఈ భాగస్వామ్యం జరిగింది. ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులు, సిబ్బందిలో సామాజిక స్పృహను పెంపొందించడం, అలాగే ప్లాస్టిక్‌ను బాధ్యతాయుతంగా పారవేసి రీసైక్లింగ్ చేసేందుకు ప్రోత్సహించడం.

ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజరెడ్డిలిలి మాట్లాడుతూ, లి"బాటిల్స్ ఫర్ ఛేంజ్ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్‌ను వ్యర్థంగా కాకుండా విలువైన వనరుగా చూడటానికి విద్యార్థుల్లో అవగాహన కలిగించవచ్చు" అన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉపయోగించే ప్లాస్టిక్‌ను వేరు చేసి, శుభ్రంగా రీసైక్లింగ్ కేంద్రాలకు పంపుతామని తెలిపారు. బిస్లరీ సంస్థ తమ వంతు బాధ్యతగా విద్యార్థులు, అధ్యాపకులు, హౌస్‌కీపింగ్ సిబ్బందికి ప్లాస్టిక్ నిర్వహణపై శిక్షణను అందించనుంది. అలాగే, సేకరించిన ప్లాస్టిక్ మొత్తాన్ని లిలిఅధీకృత రీసైక్లింగ్ భాగస్వాముల ద్వారా నేరుగా రీసైక్లింగ్ కేంద్రాలకులిలి చేరేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. సేకరించిన ప్లాస్టిక్ వివరాలను,



వాటిపై సర్టిఫికెట్లను యూనివర్సిటీకి అందజేస్తుందని అధికారులు తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా క్యాంపస్‌లో పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన వ్యర్థాల నిర్వహణకు బలమైన పునాదిలిలి ఏర్పడినట్టు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ లిలిడాక్టర్ ఎ. భగవాన్‌లిలి, బిస్లరీ సంస్థ డైరెక్టర్ కె. గణేష్, డీన్ ఆఫ్ హార్టికల్చర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జె. చీనా నాయక్‌లిలి, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ డి. లక్ష్మీనారాయణలిలి, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ లిలిడాక్టర్ ఎన్. శ్రీనివాసన్, ఆఫీసర్ ఇన్‌చార్జ్ లిలిడాక్టర్ విజయలిలి, డాక్టర్ జి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ. 150 కోట్లతో అభివృద్ధి పనులు..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ, వేములవాడ**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను మంజూరు చేస్తున్నారని తెలిపారు. మొత్తం రూ. 150 కోట్లతో ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వామివారి అనుమతులు, సూచనలు, సలహాల మేరకు తాము ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ఇటీవల స్వామివారు స్వయంగా వచ్చి రాజన్న ఆలయంలో పరిశీలన జరిపి పలు సూచనలు చేశారని గుర్తుచేశారు.

ఆలయ అభివృద్ధి పనుల కారణంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అర్జిత సేవల కోసం భీమేశ్వర ఆలయంలో తగు ఏర్పాట్లు చేశామని తెలిపారు. స్వామివారి కల్యాణం, కోడె కుంకుమ పూజ, సత్యనారాయణ వ్రతం వంటి అన్ని రకాల ఆర్జిత సేవలను భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయం ముందర రావి చెట్టు వద్ద భక్తులకు దర్శనం కోసం తాత్కాలిక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

ప్రజల, భక్తుల మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఈ విషయంలో అన్నీ వర్గాల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకుంటున్నామని విప్ వివరించారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రాజన్న భక్తులందరూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహబూబ్‌నగర్ పీఆర్ఓ ఎస్.శ్రీనివాసులకు డీజీపీ ప్రశంస



**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రజా సంబంధాల అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్‌లోని లిలిపెట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల పీఆర్ఓలు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి, ప్రధాన అతిథిగా హాజరై, శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఎస్.శ్రీనివాసులు శిక్షణలో ప్రతిభ కనబరిచి, డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు.జిల్లా ఎస్పీ డి. జానకి, శ్రీనివాసులను అభినందిస్తూ "ప్రజా సంబంధాల విభాగం పోలీస్ వ్యవస్థకు ముఖచిత్రం వంటిది. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను జిల్లాలో ప్రజా సంబంధాల పనిలో వినియోగించి మరింత చురుకుగా పనిచేయాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజీపీ (పీ అండ్ ఎల్) రమేష్ రెడ్డి, డీసీపీ(సీఏఆర్) రక్షిత మూర్తి, , శిక్షణా సమన్వయకర్త లిలిశ్రీ మధుసూదన్‌లిలి, తెలంగాణ సురక్ష బృంద సభ్యుల పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో దారిదోపిడీ కలకలం

**బలగం టీవీ, హైదరాబాద్**

సంగారెడ్డి జిల్లాలో దారిదోపిడీ ఘటన కలకలం రేపింది. బీదర్–హైదరాబాద్ హైవేపై ఒక లారీని అడ్డుకున్న దుండగులు అందులో ఉన్న రూ.20 లక్షల విలువైన పాన్ మసాలా గుట్కా లోడును ఎత్తుకెళ్లారు. సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బీదర్ నుంచి రూ.20 లక్షల విలువైన పాన్ మసాలా గుట్కా లోడ్‌తో హైదరాబాదుకు బయల్దేరిన లారీని దుండగులు వెంబడించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం గంగా చౌరస్తా సమీపంలో ఆ లారీని ఆపి, తమను లిలిపోలీసులమని చెప్పిలిలి నిమ్జ్ వెంచర్‌లోకి తీసుకెళ్లారు. అక్కడికి చేరుకున్న తర్వాత లారీ డ్రైవర్ సహా లారీలో ఉన్న ఇద్దరిని కిందకు దించి, వారి మొబైల్ ఫోన్లను లాక్కొన్నారు. అనంతరం వారిని ఒక కారులో నిర్బంధించి, కర్ణాటక సరిహద్దుల వైపు తీసుకెళ్లారు.దుండగులు లారీలో ఉన్న రూ.20 లక్షల విలువైన గుట్కా లోడును తమ వాహనంలోకి ఎక్కించుకుని, లారీలో ఉన్న ఇద్దరి వద్ద ఉన్న రూ.42 వేల నగదును కూడా లాక్కొని పరారయ్యారు. తర్వాత తప్పించుకున్న లారీ డ్రైవర్ హద్నూర్ పోలీస్ స్టేషన్ చేరుకుని ఫిర్యాదు చేశాడు.ఈ ఘటనపై హద్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం లిలిప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలులిలి ప్రారంభించారు. హైవే ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ దొంగల కదలికలపై క్లూస్ సేకరిస్తున్నారు.

# కోరుట్ల- మెట్‌పల్లిలకురూ.37.40 కోట్ల యూఐడీఎఫ్ నిధులు

- ప్రణాళికాబద్ధంగా వినియోగించాలి: ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌లిలి



**బలగం టీవీ, హైదరాబాద్**

కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలకు మంజూరైన రూ.37.40 కోట్ల యూఐడీఎఫ్ అభివృద్ధి నిధులను అధికారులు ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని కోరుట్ల ఎమ్మెల్యే లిలిడాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌లిలి సూచించారు. బుధవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన, రెండు మున్సిపాలిటీల కమిషనర్లు, ఇంజినీర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో చేపట్టబోయే పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు సేకరించారు.

ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ "ప్రభుత్వం యూఐడీఎఫ్ పథకం కింద కోరుట్ల, మెట్పల్లిలకు రూ.37.40 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులను పారదర్శకంగా, ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలి. పట్టణాల్లో రహదారుల అధునీకరణ, డ్రైనేజీ వ్యవస్థ, కల్వర్టులు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాజెక్టులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. లిలిపనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి, అలసత్వం ప్రదర్శించకూడదులిలి" అని ఆయన సూచించారు. అమృత్ ప్రాజెక్టు కింద చేపట్టిన తాగునీటి పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు సకాలంలో సౌకర్యాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారుల అభివృద్ధి వంటి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. "ప్రభుత్వం ఇచ్చిన ప్రతి రూపాయి ప్రజల సౌకర్యానికి దోహదపడేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు లిలిరవీందర్, మోహన్, డీఈఈలులిలి, పట్టణ ప్రణాళిక అధికారులు, ఏఈలు, లిలిశానిటరీ ఇన్స్పెక్టర్లులిలి, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపాక విద్యార్థిని ఘనత..

- తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం
- ఆంధ్ర, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో మూడవ స్థానం సాధించిన రేపాక జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థిని బొడ్డు వర్షిణి



**బలగం టీవీ, ఇల్లంతకుంట**

సదిష ఫౌండేషన్ వారు మూడు రాష్ట్రాల్లో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ 2025 పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బొడ్డు వర్షిణి ఈ టాలెంట్ పరీక్ష లలో పాల్గొని తెలంగాణ రాష్ట్రములో ప్రథమ స్థానం సాధించి అలాగే మూడు రాష్ట్రాల్లో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో కూడా మూడవ ర్యాంక్ సాధించింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి మాట్లాడుతూ.. రేపాక గ్రామ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో చదువుతున్న బొడ్డు వర్షిణి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొని ప్రథమ స్థానం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆ విద్యార్థినికి ర్యాంక్ సాధించినందుకు గాను కార్పొరేట్ కాలేజీలు ఉచితంగా చదువు తో పాటు హాస్టల్ వసతి కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అలాగే చదువుతున్న రోజుల్లో కూడా ఇంటికి రాను పోను కూడా డబ్బులు పెట్టనివ్వకుండా వారే ఉచితంగా పంపివ్వడం తీసుకెళ్లడం జరుగుతుందని, వీరితో పాటు ఇతర పాఠశాలలకు చెందిన మొదటి 80మంది విద్యార్థులకు కూడా ఇంటర్ మీడియాట్ చదువు ఉచితంగా చెప్పడం జరుగుతుందన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకోవాలని రేవతి వారు అన్నారు. 3%తీస% ర్యాంక్ సాధించిన బొడ్డు వర్షిణి కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పేరెంట్స్ బొడ్డు రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం పరామర్శ..

**బలగం టీవీ, ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్లా జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సుంకపాక విక్రమ్ బాబు అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందినారు. బుధవారం రోజున వారి కుటుంబ సభ్యులను విలాసాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘము తరపున పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజ్జెల బాబు, కోశాదికారి బొడ్డు శంకర్, జిల్లెల్ల దుర్గయ్య, సుంకపాక లక్ష్మణ్, బొడ్డు దేవయ్య, సుంకపాక రాములు, పోతారాజు శేఖర్, సుంకపాక తిరుపతి, కళ్ళేపెల్లి సతీష్, సుంకపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 14న చలో వరంగల్

- సిసిఐ రీజనల్ కార్యాలయం ఎదుట మహాధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భూక్యా చందు నాయక్



**బలగం టీవీ, హైదరాబాద్**

పత్తి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 14వ తేదీన చలో వరంగల్ సిసిఐ రీజనల్ కార్యాలయం ఎదుట మహా ధర్నాను జయప్రదం చేయాలని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భూక్యా చందు నాయక్, రాష్ట్ర కో కన్వీనర్ మూడ్ శోభన్ లు మాట్లాడుతూ... తేమతో నిమిత్తం లేకుండా సీసీఐ ద్వారా రైతుల పత్తి పంటను కొనుగోలు చేయాలని, రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైనా స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలి.కేంద్ర ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకాన్ని ఎత్తివేయడాన్ని వెనక్కి తీసుకోవాల కపాస్ కిసాన్ యాప్ వలన కౌలు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి. సీసీఐ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా ప్రతి ఎకరాకు 12 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఎకరాకు కేవలం 7 క్వింటాల్ కొనుగోలు చేయాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు 475/- బోనస్ అమలు చేయాలి. మ్యాపింగ్ పేరుతో కాటన్ మిల్లుల దగ్గరలో ఉన్న గ్రామాల రైతులను సుదూర ప్రాంతాలకు పంపడం వలన ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు పెరిగి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కావున అట్టి మ్యాపింగ్ పద్ధతిని సిసిఐ విరమించుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ వాసిరెడ్డి వరప్రసాద్, రాష్ట్ర నాయకులు అన్నవరపు సత్యనారాయణ, యలమంచిలి వంశీ కృష్ణ, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, కందాల శంకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, శెట్టి వెంకన్న, రాజన్న, ఆముదాల మల్లారెడ్డి, వెంకట్ మావో, చల్లారపు తిరుపతి రెడ్డి, మిల్కురి వాసుదేవ రెడ్డి, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌కు ముచ్చటగా మూడో డ్రా

- **రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-డిలో రాజస్థాన్‌పై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో 3 పాయింట్లు**

**బలగం టీవీ, హైదరాబాద్**

రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్–డిలో హైదరాబాద్ జట్టు ముచ్చటగా మూడో మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు జరిగిన మ్యాచ్‌లో లిలితొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో హైదరాబాద్ 3 పాయింట్లులిలి, రాజస్థాన్ జట్టు ఒక పాయింట్ సాధించాయి. మంగళవారం చివరి రోజు 340 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన రాజస్థాన్ జట్టు, 57 ఓవర్లలో 207/3 పరుగుల వద్ద నిలిచింది. సచిన్ యాదవ్ (44 57 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), సల్మాన్ ఖాన్ (79 138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), మహిపాల్ లామ్రోర్ (40 93 బంతుల్లో 3 ఫోర్లు) బ్యాటింగ్‌లో రాణించారు. ఓపెనర్లు వేగంగా ఆడినప్పటికీ, టీ విరామం తర్వాత హైదరాబాద్ బౌలర్లు వరుసగా వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచారు. కానీ మ్యాచ్ ఫలితం వైపు మలుపు తిరగకముందే, మరో గంట ఆట మిగిలి ఉండగానే లిలిఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు.

హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేసి ఆలౌట్ కాగా, రెండో ఇన్నింగ్స్‌లో 244/9 వద్ద ఇన్నింగ్స్ ముగిసింది. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో శతకంతో రాణించిన రాహుల్ రాదేశ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.




## 'మౌగ్లీ 2025' టీజర్ రిలీజ్ చేసిన ఎన్టీఆర్

**బలగం టీవీ, హైదరాబాద్**

టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మౌగ్లీ 2025'. నేషనల్ అవార్డ్ విజేత సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షుఉటింగ్ పూర్తయిన ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం మూవీ యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది. అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ఈ టీజర్‌ను విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రంలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ కథానాయికగా నటిస్తుండగా, వైవా హర్ష ముఖ్యపాత్రలో కనిపించనున్నాడు. సంగీతాన్ని యువ సంగీత దర్శకుడు కాలా భైరవ అందిస్తున్నారు. సినిమా నేపథ్యం: యాక్షన్, ఎమోషన్ మేళవింపుతో రోషన్ కొత్త ఇమేజ్‌లో కనిపించనున్నట్టు చిత్రబృందం తెలిపింది. టీజర్‌లోని విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేపుతున్నాయి.


## ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో సిట్ ఎదుట హాజరైన ప్రకాశ్ రాజ్

**బలగం టీవీ, హైదరాబాద్**



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ప్రముఖ సినీనటుడు ప్రకాశ్ రాజ్ బుధవారం సాయంత్రం లిలిప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట హాజరయ్యారు. సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను సుదీర్ఘంగా విచారించినట్లు సమాచారం. ఇదే కేసులో మంగళవారం నటుడు విజయ్ దేవరకొండ కూడా సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లకు సినీ ప్రముఖులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు ప్రచారం చేయడంతో అనేక మంది యువకులు వాటికి బానిసలై లిలిఆర్థిక నష్టాలతోపాటు ప్రాణాలు కోల్పోయారనే ఆరోపణలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అనంతరం ప్రభుత్వం సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేసుల్లో నటులు విజయ్ దేవరకొండ, రాణా దగ్గుబాటి, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మీతో సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ అదుర్స్!




**బలగం టీవీ, హైదరాబాద్**

టాలీవుడ్ మాస్టర్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి వరుస సడన్ సర్ప్రైజ్‌లు ఇస్తూ అభిమానులను ఉత్సాహపరుస్తున్నారు. తాజాగా ప్రియాంక చోప్రా పాత్రను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమౌళి విడుదల చేసిన పోస్టర్‌లో ప్రియాంక చోప్రా చీర కట్టులో, చేతిలో తుపాకీ పట్టుకుని అగ్రెసివ్‌గా నిలబడి కనిపిస్తున్నారు. ఆమె పాత్ర పేరు 'మందాకిని' అని దర్శకుడు వెల్లడించారు. శక్తివంతమైన, ధైర్యవంతమైన స్త్రీగా ఆమె కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ లుక్ విడుదలైన వెంటనే నెటిజన్లు "రాజమౌళి మేజిక్ మొదలైంది", "ప్రియాంక చోప్రా లుక్ ఫైర్!" అంటూ సోషల్ మీడియాలో పోస్టులతో ముంచెత్తుతున్నారు.ఇక మహేష్ బాబు లుక్ విడుదల కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల షుఉటింగ్ సాంగ్ 'సంచారి'లో శృతిహాసన్‌తో మహేష్ గ్లింప్స్ చూపించడంతో ఇప్పటికే హైప్ పెరిగిపోయింది. అలాగే కుంభ పాత్రలో లిలిపృథ్వీ రాజ్ సుకుమారన్‌లిలి నటిస్తున్నట్లు రాజమౌళి ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. సుమారు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తోలిలి తెరకెక్కుతున్న ఈ చిత్రం, భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలవనుంది. నవంబర్ 15న హైదరాబాద్‌లోలిలి ఈ సినిమా భారీ ఈవెంట్ నిర్వహించనున్నారు.గత కొద్దిరోజులుగా ఈ చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్ ఖరారు చేశారనే ప్రచారం వినిపిస్తున్నప్పటికీ, చిత్ర బృందం ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు.



## 'స్పిరిట్'లో చిరంజీవి లేరు

- **సందీప్ వంగా క్లారిటీ**

**బలగం టీవీ, హైదరాబాద్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి సూపర్‌హిట్ చిత్రాల తర్వాత సందీప్ వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి సినీ వర్గాల్లో ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి కీలక పాత్రలో నటించనున్నారు అన్న వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే, ఈ రూమర్స్‌కి దర్శకుడు సందీప్ వంగా స్వయంగా తెరదించాడు. "'స్పిరిట్' సినిమాలో చిరంజీవి గారు నటిస్తున్నారన్న ప్రచారంలో నిజం లేదు. ఆ వార్తలను నమ్మకండి. కానీ నేను ఆయనకు పెద్ద అభిమానిని. భవిష్యత్తులో మెగాస్టార్‌తో సినిమా చేయాలనేది నా కోరిక. కానీ అది 'స్పిరిట్' కాదు," అని స్పష్టంచేశారు.

## 'కాంత' బయోపిక్‌నా?

**దుల్కర్ సల్మాన్ కొత్త చిత్రం చుట్టూ ఆసక్తికర ప్రచారంలిలి**

**బలగం టీవీ, హైదరాబాద్**




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ విభిన్నమైన కథలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటూ, పాన్ ఇండియా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'కాంత' ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదలకు ముందు నుంచే చర్చకు దారితీసింది. ఇటీవలి రోజుల్లో సోషల్ మీడియాలో 'కాంత' సినిమా ఒకప్పుడు భారతీయ సినిమాకు తొలి సూపర్‌స్టార్‌గా పేరుగాంచిన ఎంకే త్యాగరాజ భాగవతార్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిందనే ప్రచారం బలంగా వినిపిస్తోంది. తమిళ సినీ చరిత్రలో అత్యంత గొప్ప నటుల్లో ఎంకేటీ ఒకరు. ఆయన నటించిన 14 చిత్రాల్లో 10 సినిమాలు బ్లాక్‌బస్టర్ విజయాలు సాధించాయి. ముఖ్యంగా 'హరిదాసు' అనే చిత్రం ఆ కాలంలో సంచలన విజయాన్ని అందుకుంది. అద్భుతమైన గాత్రం, స్టేజ్ ప్రెజెన్స్‌తో ఆయనకు అపారమైన కీర్తి, సంపద లభించాయి. కానీ, ఓ వివాదం ఆయన కెరీర్‌ను పూర్తిగా దెబ్బతీసింది. ఓ ప్రముఖ దర్శకుడితో తలెత్తిన విభేదాల తర్వాత, ఒక జర్నలిస్ట్ హత్య కేసులో ఆయనను ఇరికించడంతో రెండు సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించారు. నిర్దోషిగా బయటకు వచ్చినప్పటికీ, తిరిగి సినీ రంగంలో నిలదొక్కుకోవడం సాధ్యం కాలేదు. జీవితాంతం అనారోగ్యంతో బాధపడిన ఆయన, కేవలం 49 ఏళ్లకే కన్నుమూశారు. ఇప్పుడు ఇదే విషాదభరిత కథనుఇ 'కాంత' పేరుతో తెరకెక్కించినట్టు ప్రచారం జరుగుతోంది. ఇందులో దుల్కర్ సల్మాన్ , ఎంకే త్యాగరాజ భాగవతార్ పాత్రను పోషించగా, ఆయన పతనానికి కారణమైన దర్శకుడి పాత్రలో సముద్రఖని నటిస్తున్నట్లు సమాచారం.



## ఇప్పుడు బాగానే ఉన్నా!

- **బాలీవుడ్ ప్రముఖ నటుడు గోవిందా**

**బలగం టీవీ, ముంబై**

బాలీవుడ్ ప్రముఖ నటుడు గోవిందా (61) ఆరోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రిలో చేరి అభిమానులను ఆందోళనకు గురి చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రి ఆకస్మాత్తుగా స్పృహ కోల్పోవడంతో ఆయనను ముంబైలోని జుహు ప్రాంతంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన గోవిందా తాజాగా డిశ్చార్జ్ అయ్యారు."నేను ఇప్పుడు పూర్తిగా బాగున్నాను. గత కొన్ని వారాలుగా షుఉటింగ్‌లు, ప్రమోషన్‌లు, ఈవెంట్‌లతో చాలా బిజీగా గడిపాను. అంతకుముందు జిమ్‌లో ఎక్కువగా వ్యాయామం చేశాను. దాంతో అలసట, డీహైడ్రేషన్ కారణంగా ఈ పరిస్థితి వచ్చింది," అని వివరించారు.ఇకపై ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహిస్తానని ఆయన చెప్పారు.

"ఇకపై యోగా, ప్రాణాయామం, ధ్యానం మీదే దృష్టి పెడతాను. శరీరాన్ని బలవంతం చేయడం కంటే సహజంగా ఆరోగ్యంగా ఉండడమే ముఖ్యమని తెలుసుకున్నాను," అని గోవిందా తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేసిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన %–% "నా కోసమని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్," అన్నారు.

## 'ది ప్యారడైజ్'తో మాస్ లుక్‌లో నాని

**బలగం టీవీ, హైదరాబాద్**




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్'లిలిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి రా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాతో బ్లాక్‌బస్టర్ అందించిన లిలిదర్శకుడు శ్రీకాంత్ ఓదెలలిలి దర్శకత్వంలో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్ మెంట్ గ్లింప్స్‌లో నాని చెప్పిన పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సాధారణంగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లతో పేరుపొందిన నాని, ఇంత పవర్‌ఫుల్ మాస్ రోల్‌లో కనిపించడం అభిమానుల్లోనే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఆసక్తిని రేపుతోంది.చిత్రబృందం 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తోంది. ఇటీవల కార్మికుల సమ్మె, షెడ్యూల్ ఆలస్యం వంటి సమస్యలతో షూటింగ్ కొంత నెమ్మదించింది. అయినప్పటికీ రిలీజ్ డెడ్‌లైన్ అందుకోవడానికి యూనిట్ ఇప్పుడు నిద్రహా రాలు మానేసి తీవ్రంగా కష్టపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్ ప్రాంతంలో భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. సెట్‌లో నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు మొత్తం టీమ్ రోజుకు కేవలం మూడు గంటలే నిద్రపోతూ, మిగతా సమయాన్ని షూటింగ్‌కే కేటాయి స్తున్నారని సమాచారం.